క్లుప్తంగా

ఓటరు జాబితా సవరణపై సమావేశం



మాట్లాడుతున్న తహసీల్దార్ అలెగ్జాండర్

తాడిపత్రిటౌన్: తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఓటరు జాబితా సవరణపై అన్ని పార్టీల నాయకులతో తహసీల్దార్ అలెగ్జాండర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1లోపు 18 సంవత్సరాలు నిండిన అందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 12లోపు ఓటరు జాబితాలో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్రప్రసాద్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికుల ఆందోళన

తాడిపత్రిటౌన్: గన్నెవారిపల్లి సచివాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు 3 నెలలుగా పెండింగ్‌లో జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీఓ కార్యాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



ఆర్టీఓ కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: ఆర్టీఓ కార్యాలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అధికారులను ఆదేశించారు. చిన్న పొలమడ గ్రామ సమీపంలో నిర్మాణంలో వున్న ఆర్టీఓ కార్యాలయ భవనాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీఓ కార్యాలయ నిర్మాణానికి సహకరిస్తున్న టీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు జేసీ సూర్యనారాయణరెడ్డి, వేమనాథరెడ్డి, రఘు, భాస్కర్‌రెడ్డి, నూర్‌మహ్మద్ ఉన్నారు.

15న మండల సర్వసభ్య సమావేశం

యాడికి: ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 15న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

యువకున్ని చితకబాదిన గుర్తు తెలియని వ్యక్తులు



గాయపడిన వరదరాజులు

గుత్తి: వరదరాజులు అనే యువకున్ని అకారణంగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చితకబాదిన ఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు..గార్లదిన్నెకు చెందిన వరదరాజులు పని మీద తన తమ్ముడితో కలిసి బైక్‌లో గుత్తికి వచ్చాడు. పని పూర్తయిన తర్వాత బైక్‌పై గార్లదిన్నెకు బయలుదేరాడు. పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో ముగ్గురు వ్యక్తులు ఒకే బైక్‌పై ర్యాంగ్ రూట్‌లో రాగా ఇలా వస్తే ప్రమాదం జరుగుతుందని వరదరాజులుచెప్పాడు. దీంతో కోపంతో ఆ ముగ్గురు వ్యక్తులు బైక్ దిగి అతడిని ఇష్టానుసారం కొట్టి పరారయ్యారు. వరదరాజులును స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఆర్‌డీఓ శ్రీనివాసులురెడ్డి

గుంతకల్లు: టపాసుల విక్రయాల్లో నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఆర్‌డీఓ శ్రీనివాసులురెడ్డి లైసెన్స్‌దారులను హెచ్చరించారు. పట్టణంలోని లైసెన్సుదారులతో బుధవారం ఆర్‌డీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ దుకాణాల మధ్య కనీసం 10 అడుగులు దూరం ఉండాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదని, అగ్నిమాపక సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా టపాకాయలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐదు రోజులు మాత్రమే టపాసులు విక్రయించాల్సి ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా టపాసుల అమ్మకాలు జరిగే పట్టణంలోని రైల్వే గ్రౌండ్‌ను తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలపై ఆరా తీశారు. కసాపురం ఎస్‌ఐ వేణుగోపాలుడు ఉన్నారు.

గ్రామాలకు సచివాలయాలే పట్టుగొమ్మలు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: గ్రామాలకు గ్రామ సచివాలయాలే పట్టుగొమ్మలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. పుట్లూరు మండలం అరకటివేముల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థతో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఒక్క పైసా అవినీతి లేకుండా ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు పనులు కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారన్నారు. టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికి, డబ్బు ఇచ్చిన వారికి మాత్రమే పథకాలు అందేవన్నారు. తమ ప్రభుత్వం అర్హత ఉంటే వలంటీర్లే ఇళ్ల వద్దకు వచ్చి పథకాలకు దరఖాస్తు చేయించి మంజూరయ్యేలా చేస్తున్నారన్నారు. దళారులు లేకుండా ప్రభుత్వం పథకాలకు సంబంధించిన మొత్తాలను లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేస్తోందన్నారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రాఘవరెడ్డి, ఎంపీటీసీ విజయమ్మ, సర్పంచు ఏసమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పని చేద్దాం



సమావేశమైన వైఎస్సార్‌సీపీ నాయకులు

పామిడి: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పని చేద్దామని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ, రూరల్ బూత్ కమిటీల సమావేశంలో వారు మాట్లాడారు. వార్డులవారీగా ఓటరు జాబితాను సరిచూసుకోవాలన్నారు. ఓటరు నమోదుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వైఎస్సార్‌సీపీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి, రూరల్ బూత్ కమిటీల ఇన్‌చార్జ్ ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, నాయకులు చీమల నగేష్, బోయ రామచంద్ర, రజాక్, అబుసాలేహా, సూరి, మహేశ్వర్‌రెడ్డి, ఓబులేసు, మూలి నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

గుత్తి: ప్రభుత్వం మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు కోరారు. సీపీఐ నాయకులు బుధవారం గుత్తిలోని 10వ వార్డు సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. మండల కార్యదర్శి రామదాసు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ అడ్మిన్ వినయ్‌కు అందజేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మాబు, జిల్లా నాయకులు రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్

గుత్తి: కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించాలనే కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాలు(ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ) బుధవారం పట్టణంలో విద్యా సంస్థల బంద్ చేపట్టారు. అక్కడక్కడా తెరిచి ఉంచిన పాఠశాలలను ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మూయించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, ఏఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయండి



ప్రగతి నివేదికను వివరిస్తున్న ఏఓ శ్యాంసుందర్‌రెడ్డి

బుక్కరాయసముద్రం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సరసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్రామాలలో తాగునీటి ఎద్దటి నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ తేజోత్స్న, వైస్ ఎంపీపీలు రామగోపాల్, జయలక్ష్మి, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, డీటీ నారాయణస్వామి, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏఓ శ్రీవాణి, ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడే ఖాదర్‌పేటలో ‘వై ఏపీ నీడ్స్ జగన్’

పామిడి: మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడేకుమార్, కే నారాయణరెడ్డి బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయొద్దు



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: ఇళ్లలోని చెత్తాచెదారం డ్రైనేజీల్లో పారబోయకుండా మున్సిపల్ ఆటోలకు అందించాలని కమిషనర్ మల్లికార్జున ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఆయన సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

క్లాప్ ఆటోడ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

గుంతకల్లుటౌన్: క్లాప్ డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని క్లాప్ ఆటోడ్రైవర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలేదీక్షలు బుధవారానికి ఐదోరోజుకు చేరుకున్నాయి. నాయకులు షబ్బీర్, మోహన్, సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

23న సింపోజియం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్: టెక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 23న సీఎస్ఈ విభాగం టెక్‌బ్లాజ్ 2కె23 సింపోజియమ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. పేపర్ ప్రజెంటేషన్, క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అన్ని విభాగాల విద్యార్థులతో పాటు డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

విద్యార్థి ఆచూకీ లభ్యం

యాడికి: ఇంటినుంచి వెళ్లిపోయిన విద్యార్థి ఆచూకీ లభ్యమైంది. మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల 7వ తరగతి విద్యార్థి అజయ్ కుమార్ ఈ నెల 6న కనిపించకుండా పోవడంతో విద్యార్థి తండ్రి సూర్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. బెంగళూరు చూసేందుకు వెళ్లిన బాలుడు బుధవారం ఉదయం వారి సమీప బంధువు రమేష్ కంటబడ్డాడు. వెంటనే అతడు విద్యార్థి తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

యువరైతు ఆత్మహత్య



తలారి లక్ష్మీస్వామి(ఫైల్)

పెద్దవడుగూరు: మేడిమాకులపల్లిలో ఓ యువరైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన తలారి లక్ష్మీస్వామి(30) తనకున్న మూడెకరాల్లో పత్తి పంట సాగు చేసేవాడు. మూడేళ్లుగా ఆశించిన దిగుబడి రాకపోవడంతో దాదాపు రూ.5 లక్షల దాకా అప్పులయ్యాయి. ప్రస్తుతం సాగు చేసిన పంట దిగుబడి రాదని భావించి తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురై పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: బసినేపల్లిలో ఓ ఆటో డ్రైవర్ బుధవారం ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పులికొండ రంగ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో పాటుగా ఆర్థిక సమస్యలతో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని గుర్తించిన కుటుంబసభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీల అభివృద్ధిపై సమావేశం

యల్లనూరు: మండలంలోని పంచాయతీల అభివృద్ధిపై బుధవారం ఎంపీడీఓ వీరరాజు పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీల అభివృద్ధిపై ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీఓ కార్యదర్శులను ఆదేశించారు.

ప్రజా సమస్యలు పరిష్కరిద్దాం



మాట్లాడుతున్న తహసీల్దార్ నాగభూషణ

పెద్దవడుగూరు: ప్రజా సమస్యలను పరిష్కరిద్దామని తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఆర్బీకేల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏఓ మల్లీశ్వరి తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పండ్లతోటలు కాపాడుకోండి



పండ్లతోటను పరిశీలిస్తున్న ఏపీడీ వెంకటరత్నం

యల్లనూరు: రైతులు పండ్లతోటలను కాపాడుకోవాలని ఏపీడీ వెంకటరత్నం సూచించారు. మండలంలోని పాతపల్లి, వెన్నపూసపల్లిలోని పండ్లతోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పండ్లతోటల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఏపీడీ అసిస్టెంట్ నరేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ ప్రతాప్, ఫీల్డ్‌అసిస్టెంట్ దేవప్రియ ఉన్నారు.

చెకుముకి ట్యాలెంట్ టెస్ట్ పోస్టర్ల విడుదల

తాడిపత్రి అర్బన్: పట్టణంలో బుధవారం జేవీవీ నాయకులు చెకుముకి ట్యాలెంట్ టెస్ట్ పోస్టర్లను విడుదల చేశారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో వచ్చే ఏడాది జనవరి 27, 28 తేదీల్లో నిర్వహించనున్నట్లు జేవీవీ నాయకులు తెలిపారు.

చిరుతపులి సంచారంపై విచారణ

పామిడి: వంకరాజుకాలువ గుట్ట సమీపాన చిరుత సంచారంపై బుధవారం రాత్రి పామిడి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కరీముల్లా ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది విచారణ చేపట్టారు. గుట్ట ప్రాంతంలో చిరుత సంచరించినట్లు ఎటువంటి ఆనవాళ్లు కనిపించలేదని కరీముల్లా తెలిపారు. చిరుతకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిపినా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు ‘గడప గడపకూ మన ప్రభుత్వం’

పుట్లూరు: ఎల్లుట్ల గ్రామంలో గురువారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ రాఘవరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ చేసేదాకా పోరాటం

గుంతకల్లు: ఎస్సీ వర్గకరణ చేసేదాకా పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై.భీమలింగ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో సంపూర్ణ మెజార్టీ ఉన్నా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు బీజేపీ అగ్ర నాయకులు ఎందుకు ఆలోచిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. కేవలం తెలంగాణలో ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని మాదిగ, ఇతర ఉపకులాలను మరోసారి మోసం చేయడానికి బీజేపీ ప్రభుత్వ కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. బీజేపీకి ఏ మాత్రం మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు సంపత్, రమేష్, హనుమేష్, దుర్గ పాల్గొన్నారు.

రైతుల భూములకు ఎన్‌ఓసీలు

గుత్తి రూరల్: మండలంలో అసైన్డ్ భూములకు సంబంధించి రైతులకు ఎన్ఓసీలు ఇస్తామని తహసీల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో తహసీల్దార్ మాట్లాడుతూ 2003కు ముందు అసైన్డ్ భూములు పొందిన రైతులకు సర్వహక్కులు కల్పిస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. భూముల రీ సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లోని రైతులకు ఎన్ఓసీల జారీకి నివేదికను ఆర్డీఓకు పంపుతామన్నారు. అనంతరం కలెక్టర్ ద్వారా అసైన్డ్ భూములకు ఎన్ఓసీలు ఇస్తామని తహసీల్దార్ తెలిపారు.

రైతుల పక్షపాతి సీఎం వైఎస్ జగన్



మేడిమాకులపల్లిలో సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మేడిమాకులపల్లిలో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఆర్బీకేల ద్వారా ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందించడంతోపాటు మద్దతు ధరతో పంటలు సైతం కొనుగోలు చేస్తున్నామన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలని, విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం రావులుడికి, కోనాపురం, భీమునిపల్లి, తెలికి, చింతల చెరువు పర్యటించారు. ఆయా గ్రామాల్లో నాయకుల ఇళ్లకు వెళ్లి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో సమస్యలపై ఆరా తీశారు.

నేటి నుంచి ‘వై ఏపీ నీడ్స్ జగన్’

తాడిపత్రి: నియోజకవర్గంలో గురువారం నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యక్రమ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నాడు చంద్రబాబు ఏపీ ప్రజలను ఏవిధంగా మోసం చేసాడు, నేడు జగనన్న ఏమి మేలు చేశాడన్నది ప్రజలకు తెలియజేస్తామన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం చాలా ఉందని, ఏ గ్రామంలో చూసినా ప్రజలు, మహిళలు, రైతులు కూలీలు ముక్తకంఠంతో నినదిస్తున్నారన్నారు. డ్వాక్రా రుణాలు, పంట రుణాలు, బంగారు రుణాలు మాఫీ అంటూ గద్దెనెక్కిన బాబు ఏ విధంగా ప్రజలను మోసం చేశాడో వివరిస్తామన్నారు. అమ్మ ఒడి , ఫీజురియింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి పథకాలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యావంతులుగా తీర్చిదిద్దామన్నారు. నాడు నేడు తో ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను మెరుగుపరిచామన్నారు. గురువారం పెద్దపప్పూరు, క్రిష్టిపాడు(పెద్దవడుగూరు), బోగసముద్రం(తాడిపత్రి), యాడికి (యాడికి), గాంధీనగర్ (తాడిపత్రిఅర్బన్)లో కార్యక్రమం జరుగుతుందన్నారు.

‘వై ఏపీ నీడ్స్ జగన్’ను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: ప్రతి సచివాలయ పరిధిలో జరగనున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో లోలూరు గ్రామ సచివాలయం నుంచి గురువారం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంతా మండల నాయకుల ఆధ్వర్యంలోనే జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయల వద్ద లబ్ధిదారుల జాబితాను అవిష్కరించడంతోపాటు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలన్నారు. ఆరోజు రాత్రి అక్కడే బస చేసి గ్రామస్తులతో మాట్లాడాలన్నారు. మరుసటి రోజు ప్రజల వద్దకు వెళ్లి , ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించాలన్నారు. జగనన్నకు ఎందుకు ఓటు వేయాలో తెలియజేయాలన్నారు. నాయకులతోపాటు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆరు మండలాల్లో పర్యటిస్తారన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, వైస్ ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నగేష్, రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎస్‌వి నారాయణ, సర్పంచ్ వెంకటరాముడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: నీలాంపల్లిలో గురువారం జరిగే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్ సీపీ నేత గువ్వల రాజశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామగోపాల్, జయలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీలు కాలువ వెంకటలక్ష్మి, సుజాత, శిరీజ, ఎర్రినాగప్ప, శివారెడ్డి, కుళ్లాయప్ప, నాగయ్య, రామచంద్ర, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేష్, నాయకులు చికెన్ నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, సాకే లక్ష్మీనారాయణ, రసూల్, రంగా, రాజారెడ్డి పాల్గొన్నారు.

సిమెంటు పెచ్చులు ఊడిపడి బేల్దారికి గాయాలు

గుత్తి రూరల్: బేతాపల్లి గ్రామంలో బుధవారం శివాలయ నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో పైపెచ్చులు ఊడిపడి నారాయణరెడ్డి అనే బేల్దారి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. బేతాపల్లి గ్రామంలో ఈశ్వరాలయంలో ఆర్చ్ నిర్మిస్తున్నారు. బేల్దారి అయిన నారాయణరెడ్డి పనులకు వెళ్లాడు. అయితే పనులు చేస్తున్న సమయంలో పై నున్న పెచ్చులు ఊడిపడి నారాయణరెడ్డి తలపై పడ్డాయి. ప్రమాదంలో గాయపడిన అతడిని వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: మండలంలోని గురుగుంట్లకు చెందిన టీడీపీ నాయకులు బోయ నాగలింగం, బోయ వెంకటేష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం శింగనమలలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ వెంకటరాముడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నగేష్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ వి నారాయణ, నాయకుడు పుల్లప్ప, డీలర్లు మల్లికార్జునరెడ్డి, జగన్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పుష్పాభిషేకం

తాడిపత్రి అర్బన్: స్థానిక శివాలయం వీధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం హరిహర సుతునికి పుష్పాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువజామునే మణికంఠునికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామిని అభిషేకించారు.

14న మండల సర్వసభ్య సమావేశం

యల్లనూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 14న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ పూజారి గంగాదేవి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.